క్లుప్తంగా

14న ద్విచక్రవాహనాల వేలం

చెన్నూర్‌రూరల్: చెన్నూర్‌లోని ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో ఈ నెల 14వ తేదీన వివిధ నేరాల కింద పట్టుబడిన ద్విచక్ర వాహనాల అమ్మకానికి వేలం పాట నిర్వహిస్తున్నట్లు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ హరి తెలిపారు. మొత్తం 21 ద్విచక్రవాహనాలకు వేలం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వివరాలను ఎక్సైజ్ శాఖ కార్యాలయంలోని బోర్డుపై చూడొచ్చని పేర్కొన్నారు.

పత్తి సాగు పరిశీలన

చెన్నూర్‌రూరల్: మండలంలోని శివలింగాపూర్ గ్రామ సమీపంలో సాగు చేస్తున్న వేసవి పత్తి పంటను శుక్రవారం ఏడీఏ జాడి బాపు పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణానికి తట్టుకొని చీడ, పీడలు సోకకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ మందులు పిచికారీ చేయాలో రైతులకు తెలియజేశారు. మండలంలో సుమారు 18 ఎకరాల్లో వేసవి పత్తిని సాగు చేస్తున్నట్లు ఏడీఏ తెలిపారు. రైతులు రెండవ పంటగా పత్తి సాగు చేయడం చాలా సంతోషమైన విషయమన్నారు. నీటి వసతి ఉన్న రైతులు పత్తి పంట సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు ఎప్పుడు ఒకే రకం పంట కాకుండా ఇతర పంటలు సాగు చేయాలని పేర్కొన్నారు. ఏఈవో రాజశేఖర్, రైతులు ఉన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

కోటపల్లి: మైనార్టీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి 15 దరఖాస్తులు రాగా 13 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రాజు, సిబ్బంది సాధిక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

చెన్నూర్‌రూరల్: అటవీశాఖ చెన్నూర్ డివిజన్ ఆధ్వర్యంలో మండలంలోని లింగంపల్లి గ్రామ సమీపంలోని అర్బన్ పార్కు, వనవిహార్‌లో శుక్రవారం చెన్నూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, న్యూ స్లేట్ పాఠశాలల విద్యార్థులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి పనులపై, వన్య ప్రాణుల సంరక్షణకు చేస్తున్న కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో శివ, ఎఫ్ఎస్‌వో జావిద్, ఎఫ్‌బీవో రాజేందర్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న మాలీ సంఘం నాయకులు

భీమిని: భీమిని, కన్నెపల్లి మండలాల్లోని మాలీ సంఘం నాయకులు కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో కలుపుతామని హామీ ఇవ్వడంతో మాలీ సంఘం కులస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా మాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చేండె సత్యనారాయణ మాట్లాడుతూ అసెంబ్లీలో కేసీఆర్ మాలీ కులస్తులను ఎస్టీ జాబితాలో కలుపుతామనడం సంతోషకరమన్నారు. మాలీ కులాస్తులు కేసీఆర్‌కు రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

చర్యలు తీసుకోవాలి

జన్నారం: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాక్యలు చేసిన హమార ప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని వంచిత్ బహుజన అగాడి పార్టీ జిల్లా అధ్యక్షుడు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. ప్రపంచ మేధావి, దూరదృష్టితో కుల మతాలకు అతీతంగా రాజ్యాంగ ఫలాలు అందించిన అంబేద్కర్‌పై అనుచిత వాక్యలు చేయడం అవివేకమన్నారు. దళిత, బహుజనులు ప్రతి మండలంలో ప్రసాద్‌పై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు చేయాలని కోరారు.

జాతీయ భావం పెంపొందించుకోవాలి

మంచిర్యాలఅర్బన్: యువత జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని రిటైర్డు ఆర్మీ కల్నల్, ఛాన్సలర్ వీఆరేకే ప్రసాద్ అన్నారు. శుక్రవారం విన్నర్స్ ఐకాన్ స్టడీ సర్కిల్‌లో పరీక్షల్లో ఏ విధంగా విజయం సాధించాలనే అంశంపై ప్రసంగించారు. కష్టపడి చదవకుండా ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు యోగేశ్వర్, స్టడీ సర్కిల్ నిర్వాహకుడు శ్రీనివాస్, నాగరాజ్, వేణు, రమేష్, సమ్మయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మంచిర్యాలఅగ్రికల్చర్: టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా పాలసీ తీసుకొని మృతి చెందిన భూక్యా రాజ్‌నాయక్ భార్య శారదకు బీమా చెక్కు అందజేసినట్లు కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో ఇన్సూరెన్స్ కంపెనీ బ్రాంచ్ మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ సుమలతరెడ్డితో కలిసి చెక్కు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ అనారోగ్యంతో మృతి చెందిన రాజునాయక్ కుటుంబానికి వేగంగా బీమా చెల్లించడం అభినందనీయమని తెలిపారు.



లంబాడీతండాలో నిరుపయోగంగా డంప్ యార్డు

చెత్త నిర్లక్ష్యం

- డంప్ యార్డుకు తరలించని వైనం
- రూ.లక్షల నిధులు వృథా..!
- నిర్వహణ లేక అధ్వానం
- పట్టించుకోని అధికార యంత్రాంగం

బెల్లంపల్లిరూరల్: చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడానికి, గ్రామ పంచాయతీకి ప్రత్యామ్నాయ నిధులు సమకూర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రతీ గ్రామ పంచాయతీలో డంప్ యార్డు ఏర్పాటు చేసింది. నిర్వహణ లేని కారణంగా అవి లక్ష్య ఛేదనలో వెనుకబడిపోతున్నాయి. రూ.లక్షలు వెచ్చించి గ్రామాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోంది. అధికారుల, ప్రజాప్రతినిధుల అలసత్వమో, ప్రజలకు అవగాహన లేని కారణమో కానీ డంపింగ్ యార్డుల నిర్వహణ సక్రమంగా జరగడం లేదు.

బెల్లంపల్లి డివిజన్ పరిధిలో....

బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు మండలాలు ఉండగా, వాటి పరిధిలో 114 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రతీ గ్రామ పంచాయతీకి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి డంప్ యార్డు నిర్మాణానికి రూ.2లక్షలు కేటాయించింది. నిర్మాణాలు పూర్తయినప్పటికీ ఆ డంపింగ్ యార్డులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రావడం లేదు. ఇళ్లల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా జమ చేసి డంపింగ్ యార్డులకు తరలించి అక్కడ కేటాయించిన విభాగాల్లో చెత్తను విభజించి పొడి చెత్తను అమ్మి ఆ సొమ్మును గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఉపయోగించాల్సి ఉంది. తడి చెత్తను దాదాపు 45రోజుల పాటు దశల వారీగా సేంద్రియ ఎరువుగా తయారు చేయాల్సి ఉండగా అది కేవలం కాగితాలకే పరిమితమై కార్యరూపం దాల్చడం లేదు.

డంప్ యార్డులకు తరలని చెత్త....

నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామ పంచాయతీల్లో చెత్త డంప్ యార్డులకు తరలడం లేదు. గ్రామాల్లోని రోడ్ల పైనే దర్శనమిస్తోంది. చెత్త దుర్వాసన రావడంతో ప్రజల ఫిర్యాదులతో ఆ చెత్తను వారం రోజులకోసారి తీసుకెళ్లి గ్రామ శివారుల్లో పడేస్తున్నారు. అధికార యంత్రాంగం పట్టింపు లేనితనంగానే గ్రామాల్లో చెత్త డంపింగ్ యార్డులకు తరలడం లేదనే విమర్శలు ఉన్నాయి.

రూ.లక్షల నిధులు వృథా....!

ఒక్కో డంపింగ్ యార్డు నిర్మాణం కోసం ఈజీఎస్ నిధుల నుంచి రూ.2 లక్షలు కేటాయించారు. ప్రారంభ దశలో వాటి నిర్వాహణపై ఆసక్తి కనబర్చిన అధికార యంత్రాంగం కాలక్రమేనా వాటిని పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. అధికారుల, ప్రజాప్రతినిధుల పట్టింపులేని తన ం కారణంగా లక్షల రూపాయలు వృథా అవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామీణులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి తడి, పొడి చెత్త వేరు చేయడంలో వారిని చైతన్యవంతులు చేయాల్సిన బాధ్య త వారిపై ఉంది. దీంతో పాటు డంపింగ్ యార్డుల నిర్వహణ పూర్తి స్థాయిలో చేపట్టి ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడంతో పాటు గ్రామ పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చేలా చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

లక్ష్యం సాధిస్తాం



తడి, పొడి చెత్తను రోజు వారీగా డంపింగ్ యార్డుకు తరలించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నాం. గ్రామీణులు చెత్తను గ్రామ పంచాయతీ సిబ్బందికి అందించడం, సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రజల, ప్రజాప్రతినిధుల సహకారంతో ప్రభుత్వ లక్ష్యాన్ని సాధిస్తాం.

– ఫణీందర్ రావు, డీఎల్‌పీవో బెల్లంపల్లి

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మంచిర్యాల ఎమ్మెల్యే దివాకర్‌రావు

దండేపల్లి: అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. దండేపల్లి మండలం జైతుగూడ నుంచి నాయికపుగూడ వరకు రూ.32లక్షల ఐటీడీఏ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం నాగసముద్రంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపణ పూజల్లో పాల్గొన్నారు. వెల్గనూర్‌లో ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అనేక నిధులు కేటాయించి, రోడ్లు, వివిధ అభివృద్ధి పనులు చేపడుతోందని తెలిపారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, రైతుసమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ఎంపీపీ అనిల్, సర్పంచ్‌లు లచ్చుపటేల్, ప్రేమల, శంకరయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మల్లేష్, మాజీ వైస్ఎంపీపీ రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లి: పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే



మంచిర్యాలటౌన్: పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కమ్యూనిటీ హాల్ పనులు పూర్తి చేయాలి

మంచిర్యాలటౌన్: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని పాత మంచిర్యాలలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే దివాకర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, స్థానిక కౌన్సిలర్ సునీత కిషన్, నవీన్ ఉన్నారు.

మహిళా సంఘ భవనానికి భూమి పూజ

లక్సెట్టిపేట: మండలంలోని అంకతిపల్లిలో రూ.5లక్షలతో మంజూరైన డ్వాక్రా మహిళా సంఘ భవనానికి ఎమ్మెల్యే దివాకర్‌రావు భూమి పూజ చేశారు.మహిళల ఉపాధి కోసం డ్వాక్రా రుణాలను ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ తిప్పని లింగయ్య, స్థానిక సర్పంచ్ శైలజ, ఎంపీటీసీ డావిడ్, నాయకులు సుధాకర్ ఉన్నారు.

కబ్జాకు గురైన భూమిని జీపీకి అప్పగించాలి

కాసిపేట: మండలంలోని సోమగూడం(కె) గ్రామ పంచాయతీలో కబ్జాకు గురైన భూమిని తిరిగి గ్రామపంచాయతీకి కేటాయించాలని సర్పంచ్ సపాటు శంకర్ ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ దిలీప్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఖాళీగా ఉన్న 30 గుంటల భూమిని డిసెంబర్ 25న ఓ వ్యక్తి కబ్జా చేసి పెన్సింగ్ వేయడం జరిగిందన్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వెంటనే సర్వే చేసి గ్రామపంచాయతీ అవసరాలకు కేటాయించాలని కోరారు. లేనిపక్షంలో గ్రామస్తులందరు ఉద్యమాలు ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

నేడు విద్యుత్‌కు అంతరాయం

కాసిపేట: మండలంలోని 33/11 కేవీ కొండాపూర్ సబ్‌స్టేషన్‌లో శనివారం మరమ్మతులు చేస్తుండడంతో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏఈ స్వర్ణలత తెలిపారు.

వేమనపల్లి: సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ దీక్షిత్ తెలిపారు. నీల్వాయి సబ్‌స్టేషన్ పరిధిలోని సుమారు 18 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని పేర్కొన్నారు.

సంక్షిప్త వార్తలు

భక్తులకు మౌలిక వసతులు కల్పించాలి



పుష్కరఘాట్ పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

నస్పూర్: మహా శివరాత్రి సందర్భంగా సీసీసీ సీతారాంపల్లి గోదావరినదిలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు సూచించారు. సీతారాంపల్లి గోదావరి నది వద్ద పుష్కర్ ఘాట్‌ను మున్సిపల్, సింగరేణి అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ మధు, సిబ్బంది పెద్దింటి మోహన్, సింగరేణి సివిల్ అధికారి శ్రీధర్ ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

వేమనపల్లి: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సర్పంచ్‌లు కుబిడె మధుకర్, కొండగొర్ల బాపులు శుక్రవారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోలి వేణుమాధవ్ సహకారంతో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అంబేద్కర్ కమిటీ మండల అధ్యక్షుడు జాడి గోపాల్ తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు గుమ్ముల సత్యం, జాడి కిష్టయ్య పాల్గొన్నారు.

కన్నెపల్లిలో అన్నదానం

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎస్సై సురేష్ పాల్గొని పలువురికి భోజనం వడ్డించారు. మండల కేంద్రంలోని భక్తులు చెప్రాడ కార్తీక్ మహారాజ్ స్వామి పాదయాత్ర భక్తులు ప్రతీ నెల 10వ తేదీన అన్నదాన కార్యక్రమం చేపడుతున్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మందమర్రిరూరల్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతీ కార్యకర్తపై ఉందని బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం మందమర్రి పట్టణంలోని విద్యానగర్‌లో ఏర్పాటు చేసి న స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌కు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నాయకులు అందుగుల శ్రీనివాస్, నరేష్, దుర్గరాజ్, రమేష్, నగేష్, ఉన్నారు.

పట్టణంలో స్ట్రీట్ కార్నర్ సమావేశం

నస్పూర్: మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని సీసీసీ సీతారంపల్లి వద్ద బీజేపీ స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెర్రబెల్లి రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

డీసీపీని కలిసిన జీఎం

మందమర్రిరూరల్: మంచిర్యాల జిల్లా డీసీపీగా బాధ్యతలు తీసుకున్న సుధీర్ రాంనాథ్ కెకాన్‌ను మందమర్రి ఏరియా సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్ శుక్రవారం మంచిర్యాలలోని డీసీపీ ఆఫీస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఆయన వెంట శాంతిఖని మైన్ ఏజెంట్ విజయ్‌ప్రసాద్, ఏరియా ఎస్ఎస్‌వో నగునూరకి రవి ఉన్నారు.

చెక్కు అందజేత



మందమర్రిరూరల్: మందమర్రి ఏరియాలోని వర్క్ షాపులో జనరల్ మజ్దూర్‌గా విధులు నిర్వహిస్తున్న బొడ్డు కుమారస్వామి కుమార్తె వైష్ణవి ఉస్మానియా మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతోంది. సింగరేణి ప్రోత్సాహకంగా అందించే రూ.10వేల చెక్కును కుమారస్వామికి శుక్రవారం ఏరియా జీఎం శ్రీనివాస్ అందించారు. ఆఫీస్ హెచ్‌వోడీ శ్యాంసుందర్, సీనియర్ పీవో ఆసిఫ్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సత్యనారాయణ ఉన్నారు.

ఆన్‌లైన్ ముగ్గుల పోటీల్లో కేజీబీవీ విద్యార్థిని ప్రతిభ

మంచిర్యాలఅర్బన్: జాతీయ బాలికల దినోత్సవం 2023ను పురస్కరించుకుని కరీంనగర్ రజిని ఐవీఎఫ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆన్‌లైన్ ముగ్గుల పోటీల్లో మంచిర్యాల కేజీబీవీలో చదువుతున్న తొమ్మిది తరగతి విద్యార్థిని వైష్ణవి ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచింది. ఈనెల 11న కరీంనగర్‌లో సంస్థ తరుపున రూ.10వేల విలువ చేసే బహుమతిని అందుకోనున్నట్లు స్పెషల్ ఆఫీసర్ స్వప్న తెలిపారు. విద్యార్థిని వైష్ణవి, గైడ్ టీచర్‌ను డీఈవో వెంకటేశ్వర్లు అభినందించారు.



వైష్ణవి వేసిన ముగ్గు

‘కల్యాణలక్ష్మి’ పేదలకు వరం

వేమనపల్లి: ప్రభుత్వం పేదలకు అందిస్తున్న కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పేదలకు వరమని తహసీల్దార్ రాజ్‌కుమార్, ఎంపీపీ కోలి స్వర్ణలత, జెడ్పీటీసీ ఆర్.స్వర్ణలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో 38మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు సుమారు రూ.38 లక్షల 44వేల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కుబిడె మధుకర్, కొండగొర్ల బాపు, గాలి మధు, ఎంపీటీసీలు సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.



చెక్కులు అందిస్తున్న ప్రజాప్రతినిధులు

గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం

చెన్నూర్‌రూరల్: మండలంలోని అక్కెపల్లి, కిష్టంపేట తదితర గ్రామాల్లో శుక్రవారం స్వచ్ఛ శుక్రవారం, గ్రీన్ ఫ్రైడేలను నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో చెత్తాచెదారం తొలగించారు. అలాగే పారిశుద్ధ్య పనులను చేపట్టారు. మొక్కలకు నీరు పోశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దింటి స్వరూప, రాజన్న, సింగిల్ విండో చైర్మన్ చల్ల రాంరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఏపీవో గంగాభవాణి, పాల్గొన్నారు.

ఎలకేశ్వరంలో గ్రీన్ ఫ్రైడే

భీమారం: గ్రీన్ ఫ్రైడేలో భాగంగా మండలంలోని ఎలకేశ్వరంలో శుక్రవారం సర్పంచ్ సమ్మయ్య, కార్యదర్శి నవ్యలతో పాటు గ్రామస్తులతో కలిసి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కలకు నీరు పోయాలని తెలిపారు.



అక్కెపల్లిలో మొక్కలకు నీరుపోస్తున్న నాయకులు

‘కంటి వెలుగు’ సద్వినియోగం చేసుకోవాలి

బెల్లంపల్లిరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు వైద్య శిబిరాలను గ్రామీణులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, ఎంపీపీ శ్రీనివాస్‌లు అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలం బట్వాన్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, ఎంపీడీవో రాజేందర్, పీహెచ్‌సీ వైద్యుడు అనీష్, కంటి వెలుగు వైద్యాధికారి అలేఖ్య,హెచ్ఈవో సమ్మయ్య, జేపీఎస్ అల్లావుద్దిన్ పాల్గొన్నారు.

పద్మనగర్‌లో శిబిరం...

చెన్నూర్: చెన్నూర్ పట్టణంలోని పద్మనగర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ అర్చన, రాంలాల్ గిల్డా ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గంగాధర్, తహసీల్దార్ శ్రీనివాస్‌దేశ్ పాండే, కౌన్సిలర్ చిలుకమారి శరణ్య పాల్గొన్నారు.



శిబిరం ప్రారంభిస్తున్న జెడ్పీ వైస్‌చైర్మన్, ఎంపీపీ

వనదర్శినిలో కస్తూరిబా విద్యార్థులు

జైపూర్: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ విద్యాలయంలో 8, 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు వనదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అడవులను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెగడపల్లి అటవీ బీట్ పరిధిలో అడవులను కాపడడం, అడవుల పెంపకం మూలంగా కలిగే ప్రయోజనాలు, అడవిలో చేపట్టే నీటి కుంటలు, గడ్డి ప్లాంట్స్, మొక్కల పంపకం వంటి అంశాలపై అధ్యాయం చేశారు. భవిష్యత్ తరాలకు చక్కటి వాతావరణాన్ని అందించడానికి నేటి తరం మొక్కలను కాపాడటం, అడవులను రక్షించడం మూలంగా కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. వైల్డ్‌లైఫ్ ఫారెస్టు ప్రాముఖ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ ఎఫ్‌ర్వో రమేశ్, డిప్యూటీ రేంజర్ సాగరిక, ఎఫ్ఎస్‌వోలు రాంసింగ్, రాజు, ఎఫ్‌బీవోలు సంతోశ్, రాజిత, దీక్ష పాల్గొన్నారు.



అడవుల ప్రాముఖ్యతను వివరిస్తున్న అధికారులు

ప్రతీ విద్యార్థి చదువుపై దృష్టి సారించాలి

మందమర్రిరూరల్: ప్రతీ విద్యార్థి చదువుపై దృష్టి సారించాలని మందమర్రి ఏరియా సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని కార్మెల్ స్కూల్ 60వ వార్షికోత్సవానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుకుని ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశ రాష్ట్రాల వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఫాదర్ కున్నత్, జెసెఫ్ ఉన్నారు.



వివిధ రాష్ట్రాల వేషధారణల్లో విద్యార్థులు

భగీరథ ప్రయత్నాలు

దండేపల్లి: ఉష్ణోగ్రతలు పెరగడంతో వ్యవసాయ బావుల్లో నీళ్లు అడుగంటుతున్నాయి. దీంతో పలు చోట్ల పంటలకు సరిపడా నీళ్లు సరిపోవడం లేదు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులు భగీరథ ప్రయత్నాలు చేస్తూ వ్యవసాయ బావుల్లో జేసీబీలు, క్రేయిన్ల సాయంతో పూడిక తీయిస్తున్నారు. మండలంలో చాలా చోట్ల వ్యవసాయ బావుల్లో పూడిక తీత పనులు సాగుతున్నాయి.



వీఏవోల ముందస్తు అరెస్టు

దండేపల్లి: వీఏవోల సమస్యలపై హైదరాబాద్‌లో శుక్రవారం ధర్నా తలపెట్టారు. దీనికి మండలం నుంచి వీఏవోలు తరలివెళ్లకుండా దండేపల్లి ఎస్సై సాంబమూర్తి ముందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.